క్లుప్తంగా

చిలప్‌చెడ్ ఎస్‌ఐగా నర్సింహులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల ఎస్‌ఐగా నర్సింహులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పోలీస్ శిక్షణా కేంద్రం మేడ్చల్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై చిలప్‌చెడ్‌కు వచ్చారు. ఇంతకుముందు చిలప్‌చెడ్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహించిన యాదగిరి ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నర్సింహులు మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు.

సమస్యలను పరిష్కరించండి



రామాయంపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

రామాయంపేట(మెదక్): తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఆశావర్కర్లు, పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ.. ఆశా, పంచాయతీ వర్కర్ల సమస్యలను ఎంత మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నామ మాత్రపు వేతనాలతో పనిచేస్తున్న వారు తమ కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. పంచాయతీ వర్కర్లకు ఐదునెలలుగా వేతనాలు రావడంలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని బాలమణి విజ్ఞప్తి చేశారు.

సంకాపూర్‌లో ముగిసిన ధాన్యం కొనుగోళ్లు



సంకాపూర్‌లో చివరి ధాన్యం లారీ వద్ద తహసీల్దార్ షేక్ కరీం, ఐకేపీ అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని సంకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు ముగిశాయి. మంగళవారం నార్సింగి తహసీల్దార్ షేక్ కరీం, ఏపీఎం ఆశోక్ ఆధ్వర్యంలో చివరి లారీని లోడ్‌చేసి రైస్‌మిల్లుకు తరలించారు. ఈ సందర్భంగా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను, రైతులను తహసీల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ సుల్తానా ఉన్నారు.

విత్తనాల అందజేత



చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళా రైతులకు సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విత్తనాల పురుగు మందులను అందజేశారు. రైతులకు హైటెక్ సీడ్ సౌజన్యంతో మొక్కజొన్న విత్తనాల పురుగు మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు విజయ్, శ్రవణ్ మహిళా రైతులు పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి



మెదక్ కలెక్టరేట్ ఎదుట మాట్లాడుతున్న వామపక్ష, ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు

మెదక్ కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేసి, 44 చట్టాలను యథావిధిగా కొనసాగించాలని వామపక్షాలు, ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకులు రాజిరెడ్డి, నర్సమ్మ, బస్వరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ సమీకృత కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాలు, ట్రేడ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

తూప్రాన్: పట్టణంలోని 12వ వార్డులో డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ శంకుస్థాపన చేశారు. త్వరలోనే ప్రజల సమస్యలు పరిష్కారిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, రవీందర్‌గుప్తా, నర్సోజీ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పరిరక్షించాలి



నర్సాపూర్ రూరల్: పెద్ద చింతకుంటలో మొక్కలు నాటుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



రుక్మాపూర్‌లో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న అధికారులు



కౌడిపల్లి(నర్సాపూర్): ధర్మాసాగర్‌లో ఉపాధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: ప్రతి ఒక్కరూ భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద చింతకుంటలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మన ఊరిలో పనుల జాతరలో భాగంగా పెద్దచింతకుంట గ్రామానికి చెందిన రైతు గుండె వీరయ్య భూమిలో జామ మొక్కలను అధికారులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు లాభాలను ఇచ్చే పండ్లు, పూల మొక్కలను పెంచి అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం మహిళలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. ఉపాధిపనిలో భాగంగా ఏడాది క్రితం నాటిన మొక్కల కూలీడబ్బులు రాలేవని ఆమెకు మొరపెట్టుకున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీఓ మధులత, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఏపీఓ అంజిరెడ్డి, భోగ శేఖర్, మాజీ సర్పంచ్‌లు శివకుమార్, జితేందర్‌రెడ్డి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధర్మాసాగర్‌లో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్‌లో ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ శ్రీనివాస్ ప్రారంభించారు. మంగళవారం మన ఊరిలో పనుల జాతరలో భాగంగా ఉపాధిహామీ పథకంలో రూ. 97వేలతో నూతనంగా నిర్మించి మట్టిరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఓ పుణ్యదాస్, టీఏ స్వాతి, పంచాయతీ కార్యదర్శి నరహరి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, నాయకులు రాజు, దీపక్, బాలేశ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రం అల్లాదుర్గం, సీతానగర్ గ్రామాల్లో ఉపాధిహామీ పనులను వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఓ సుధాకర్, ప్రత్యేక అధికారి శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బల్‌రాం, కార్యదర్శులు ప్రభాకర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభం

చేగుంట(తూప్రాన్): మండల పరిధిలోని గ్రామాల్లో ఉపాధిహామీ పనుల జాతర కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం డీఎల్‌పీఓ యాదయ్య ఆధ్వర్యంలో మన ఊరు ఉపాధిహామీ పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఇంకుడు గుంతలు, పశువుల పాకలకు పనులను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఏపీఓ శ్వేత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సూరారంలో..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ దామోదర్, ఏపీఓ రాజ్‌కుమార్ ప్రారంభించారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో ఉపాధిహామీ పనులను ఎంపీఓ లక్ష్మీనర్సయ్య ప్రారంభించారు. గౌతోజీగూడెంలో డీటీ కౌషిక పశువుల షెడ్డు పనులను ఏపీఎం ఆదినారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

జిల్లాల్లోని అన్ని పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంపై అవగాహన అవసరం అని ఈ సందర్భంగా పలువురు వక్తలు తెలిపారు.



మెదక్ మున్సిపాలిటీ: మెదక్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో..



నర్సాపూర్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



చేగుంట పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయుల నివాళులు



మనోహరాబాద్(తూప్రాన్): గౌతోజీగూడెంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద..

నాణ్యమైన భోజనం అందించాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని మండల విద్యాధికారి విఠల్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రం చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలకు మధ్యాహ్న భోజనంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సరైన పోషకాహారం అందించాలని, పోషకాలతోనే విద్యార్థులకు శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. మధ్యాహ్న భోజనం వండే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలని, కడిగే బియ్యం స్వచ్ఛమైన నీటితో కడగాలని, వంట రుచికరంగా చేసేలా హెచ్‌ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు వేదశ్రీ, హరిసింగ్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



హెచ్‌ఎంలతో మాట్లాడుతున్న ఎంఈఓ విఠల్

‘ఓటరు’ సమావేశానికి స్పందన కరువు

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ సప్లమెంటరీ ఓటరు జాబితా ప్రచురణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి స్పందన కరువైంది. ఈ సమావేశానికి ఉమ్మడి మండలంలోని(వెల్దుర్తి, మాసాయిపేట మండలాలకు చెందిన) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు హాజరుకావాల్సి ఉండగా, కేవలం అధికార పార్టీకి చెందిన వెల్దుర్తి మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి హాజరయ్యారు. సమాచార లోపం లేక మార్పులు, చేర్పులకు సంబంధించి గతంలో రాజకీయ పార్టీల నాయకులు తెలిపిన అభ్యంతరాలను అధికారులు పెడచెవిన పెట్టారనే గైర్హాజరయ్యారా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. అనంతరం ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ.. ఉమ్మడి వెల్దుర్తి మండలంలో సుమారు 33,233 ఓటర్లు ఉన్నారన్నారు. సెప్టెంబర్ మాసం నుంచి ఇటీవల వరకు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారిలో 486 మందికి కొత్తగా ఓటు హక్కు వచ్చిందన్నారు. వారిని ఆయా గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా విభజించామన్నారు. ఈ విషయంలో ఏవైనా అభ్యంతరాలుంటే నూతన ఓటర్లు నాలుగు రోజుల్లో సవరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ విఘ్నేశ్వర్, ఈజీఎస్ ఏపీఓ రాజు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

రైతులు వరి కొయ్యలు కాల్చొద్దు

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు ధాన్యం పండించిన తర్వాత వరి కొయ్యలను కాల్చొద్దని ఏఓ కృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. పంట పండించిన తర్వాత వరి కొయ్యలను కాల్చడంతో భూసారం దెబ్బతింటుందని, రైతులు వరికొయ్యలను నీరు వేసి కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. రైతులు యాసంగిలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు పాల్గొన్నారు.



కమలాపూర్‌లో రైతులకు సూచనలిస్తున్న ఏఓ

అభివృద్ధి పనులు ప్రారంభం

హవేళీఘణాపూర్(మెదక్): మండల కేంద్రం హవేళి ఘణాపూర్‌లో అభివృద్ధి పనులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం విడతల వారీగా అసరాలు తీరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో సీసీ రోడ్లు, పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మాణానికి మండలానికి రూ.5.45కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్, పరశురామ్‌గౌడ్, శ్రీనివాస్, పద్మారావు, రాము తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తాం

నర్సాపూర్: కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం ఆరోపించారు. ఆయన సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో కార్మికులతో ఆర్‌డీఓ ఆఫీసు ఎదుట చేశారు. అనంతరం ఆర్‌డీఓ మహిపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా ప్రతినిధి నందం, ఆయా సంఘాల నాయకులు నాగరాజు, సురేశ్, సంతోష, పుష్పరాలు, శంకరయ్య, రమేశ్, అశోక్ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో..


వెల్దుర్తి(తూప్రాన్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీ ఆరోపించారు. ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ కృష్ణకు అందజేశారు. నిరసనలో నరేందర్, లక్ష్మణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌డీఓకు వినతిపత్రం అందిస్తున్న కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు

సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన

టేక్మాల్(మెదక్): సమగ్ర శిక్షా విద్యావ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమగ్రశిక్షా ఉద్యోగులు మంగళవారం టేక్మాల్‌లో నల్ల బ్యాడ్జీలతో మధ్యాహ్న సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్రశిక్షా విద్యావ్యవస్థలో సుమారుగా 15 నుంచి 20 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరి చేస్తున్నామన్నారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, మినిమం టైమ్ స్కేల్ ప్రకటించాలని కోరారు. ఇందులో కేజీబీవీ ఎస్‌ఓ బాలమణి, ఎంఐఎస్ శ్రీకాంత్, డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వామి, సీఆర్పీ శివరాజ్, ధర్మ్య, సీఆర్‌టీలు, నాన్ టీచింగ్ సిబ్బంది, పీటీఐలు, మెసెంజర్, తదితర సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫీజుల గడువును బోర్డు పొడిగించిందని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అన్నారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ ఫీజుల్ని ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 27 వరకు చెల్లించే అవకాశం ఉండగా.. దానిని డిసెంబర్ 3 వరకు ఇంటర్‌బోర్డు పొడిగించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పశు పోషణలో జాగ్రత్తలు తీసుకోవాలి

కొల్చారం(నర్సాపూర్): పాడి రైతులు తమ పశువుల పెంపకం, పోషణలో జాగ్రతలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి వీరేశం సూచించారు. మంగళవారం జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సహకారంతో మండలంలోని అంసాన్‌పల్లి పశువైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా పశువులకు గర్భస్త పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పశుపోషణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిబిరంలో పశువులకు పరీక్షలు చేసి, టీకాలు వేశారు. దూడలకు నట్టల నివారణకు మందులు వేశారు. సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది గట్టయ్య, వేణు, మైపాల్, గోపాల మిత్రులు ప్రవీణ్, శ్రీకాంత్, మాణయ్య, దీపక్, పాడి రైతులు పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీలు

మెదక్ కలెక్టరేట్: ఈనెల 28న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి దేవ్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే ఈ పోటీలకు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన 8, 9, 10 తరగతి విద్యార్థులు ఒక గైడ్ టీచర్ తో హాజరు కావాలన్నారు. జిల్లాలో మొదటి స్థానం సాధించిన పాఠశాల విద్యార్థులు డిసెంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు.

జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్‌అఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి సమగ్ర శిక్షా గారి కార్యాలయం, మెదక్ జిల్లా

పత్రికా ప్రకటన తేది: 26-11-2024

మెదక్ జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలలో (కె.జి.బి.వి.) సామాగ్రి కొనుగోలుకు టెండర్ల ఆహ్వానం

మెదక్ జిల్లా యందు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నడుపబడుతున్న (04) కస్తూర్బాగాంధీ (కె.జి.బి.వి.) విద్యాలయాలలో వంట సామాగ్రి స్టూడెంట్ ఎన్టైటిల్‌మెంట్స్ మరియు ఫర్నిచర్ కొనుగోలు చేయుటకు 2024-25 టెండర్లను ఆహ్వానించనైనది. తేది: 27-11-2024 రోజున ఉదయం గం. 10.30 నుండి తేది: 03-12-2024 మ. 3.00 గం. వరకు టెండర్ల ఫారంను పొందవచ్చును. మరియు తేది. 03-12-2024 సాయంత్రం 5.00 గం.ల వరకు ఫారంలు పూర్తిచేసి జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్‌అఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి సమగ్ర శిక్షా, మెదక్ జిల్లా కార్యాలయంలో సమర్పించవలెను. తేది. 04-12-2024 నాడు ఉదయం 11.00 గం॥లకు District Purchase Committee (DPC) ఆధ్వర్యంలో టెండర్లు తెరువబడును. డి.డిలు కట్టినవారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను. టెండర్ ఫారం పొందుటకు రూ.1,000/- జిల్లా విద్యాశాఖాధికారి మెదక్ పేరున డి.డి. సమర్పించవలెను. దీనికిగాను టెండర్‌లో పాల్గొనుటకు EMD రూ.20,000/- డి.డి. జిల్లా విద్యాశాఖాధికారి మెదక్ పేరున అప్లికేషన్ ఫారంతో సమర్పించవలెను. ఇతర వివరాలకు జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్‌అఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి సమగ్ర శిక్షా మెదక్ జిల్లా కార్యాలయంలో సంప్రదించగలరు.

సం/- జిల్లా విద్యాశాఖాధికారి & ఎక్స్‌అఫీషియో
జిల్లా ప్రాజెక్టు అధికారి, యస్.యస్. మెదక్ జిల్లా

సంక్షిప్త వార్తలు

◆ **ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం**

నర్సాపూర్: ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందని మాల మహానాడు యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నరేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ రాష్ట్రంలో చేపట్టిన పాదయాత్రకు మంచి స్పందన లభిస్తుందన్నారు. మంగళవారం పాదయాత్ర మెదక్ జిల్లాలోని తూప్రాన్ మీదుగా మేడ్చల్‌కు చేరిందని, తనతో పాటు పలువురు నాయకులు ఆనంద్‌కుమార్, యాదగిరి, కరుణాకర్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారని చెప్పారు.

◆ **చిత్రాలు, బోర్డులకు నల్లరంగు**

శివ్వంపేట(నర్సాపూర్): దాత సాయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని బోర్డులకు, చిత్రాలకు గుర్తు తెలియని వ్యక్తులు నల్ల రంగు పూసిన సంఘటన చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో గ్రామానికి చెందిన నవీన్‌గుప్తా తన సొంత నిధులతో నూతనంగా పాఠశాల నూతన భవనాలు నిర్మిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి ప్రధాన గేటు దూకి లోకి చోరబడి తరగతి గదుల్లోని బోర్డులకు, గోడలపై వేసిన జాతీయ నాయకుల చిత్రాలకు నల్ల రంగు పూశారు. ఈ సంఘటనను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఏఎస్‌ఐ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు.

◆ **మట్టి పరీక్షలు తప్పనిసరి**

నర్సాపూర్ రూరల్: మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని మంతూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామంలోని ఆయా రైతుల భూముల నుంచి మట్టి నమూనాలను సేకరించి ప్రాక్టికల్‌గా పరీక్ష చేసి, చూపించి అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయ అధికారులు సూచించే పంటలను సాగు చేస్తే మంచి దిగుబడిని సాధించవచ్చు అని తెలిపారు.

◆ **రామాయంపేటలో వైద్య శిబిరం**

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని దుర్గమ్మ కాలనీలో మంగళవారం హైదరాబాద్ మల్లారెడ్డి ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీకి చెందిన బసన్నపల్లి మల్లేశం కూతురు సాత్విక జన్మదినం సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేయగా, తహసీల్దార్ రజని కుమారి ప్రారంభించారు. రోగులను పరీక్షించిన వైద్యులు వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భవాని, మృదుల, ఇతర సిబ్బంది అరుణ, ప్రశాంతి, ప్రియ, ఆస్పత్రి ప్రతినిధి మహమూద్, నాయకులు పాల్గొన్నారు.

◆ **నార్సింగి పట్టణాభివృద్ధికి రూ.30 లక్షల నిధులు**

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి పట్టణంలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల ఎస్‌ఆర్‌ఈఎస్ నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, నార్సింగి పట్టణ నాయకులు రాజేశ్, యాదగిరి, సుధాకర్ ఉన్నారు.

◆ **ఫిజియోథెరపీపై హెచ్‌ఎంలకు అవగాహన**

పెద్దశంకరంపేట(మెదక్): ఫిజియోథెరపీపై హైదరాబాద్‌కు చెందిన నిమ్స్ ఆస్పత్రి వైద్య నిపుణులు రమేశ్, వెంకటరాములు హెచ్‌ఎంలకు అవగాహన కల్పించారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు ఫిజియోథెరపీతో పాటు ఇతర వైద్యసేవలను వివరించారు. వెన్నునొప్పి, తలకు సంబంధించిన వ్యాధులతో కలిగే ఇబ్బందులపై సూచనలిచ్చారు. ఎంఈఓ వెంకటేశం, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు విజయ్‌కుమార్, విఠల్, కస్తూర్బా ప్రిన్సిపాల్ విజయ తదితరులున్నారు.


◆ **30న ఓటర్ల జాబితా ప్రదర్శన**

అల్లాదుర్గం(మెదక్): గ్రామ పంచాయతీల్లో ఈ నెల 30న ఓటర్ల జాబితా ప్రదర్శిస్తామని ఎంపీడీఓ చంద్రశేఖర్ చెప్పారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో తప్పులు లేకుండా జాబితాను తయారు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు, బ్రహ్మం, సాయిలుగౌడ్, రామాగౌడ్, సదానందం పాల్గొన్నారు.

◆ **వసతి గృహాలను కలెక్టర్ సందర్శించాలి**

చిన్నశంకరంపేట(మెదక్): సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ వసతి గృహాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జగన్ ఒక ప్రకటనలో కోరారు. మెదక్ జిల్లాలోని గురుకుల, కస్తూర్బా వసతి గృహాల్లో విద్యార్థులు నాసిరకం భోజనం పెడుతున్న అడిగేవారు లేరన్నారు. ఇప్పటికీ దుప్పట్లు కూడా అందించలేదన్నారు. అధికారులు ఇప్పటి వరకు కస్తూర్బా, గురుకుల హాస్టల్‌లను సందర్శించలేదన్నారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ వెంటనే స్పందించాలని కోరారు.

◆ **ప్రభుత్వ వసతి గృహాల తనిఖీ**



చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వ వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి డా.వెంకటయ్య తనిఖీ చేశారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని కస్తూర్బాపాఠశాల వసతి గృహం, మోడల్‌స్కూల్ ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను ఎంపీడీఓ దామోదర్‌తో కలిసి తనిఖీ చేశారు. వంట నిర్వహణపై ఆరా తీశారు. వసతి గృహంలోని వసతులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెను ప్రకారం అందించాలని నిర్వాహకులకు సూచించారు.